


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు 06











అధికారులు, సిబ్బంది సకాలంలో

## పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి




- 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల సందర్శన
- 3వ విడతలో చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో ఎన్నికలు
- ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- 2 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం
- ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల–జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను



ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా ఈ నెల 17వ తేదీన జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మిగితా.. 2లో

మూడవ విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల

## రాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో పకడ్బందీగా సాగిన రాండమైజేషన్ ప్రక్రియ



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వో, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు.అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు.ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 3వ విడత పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 17న సెలవు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పోలింగ్ లో భాగంగా ఆయా ప్రాంతాలలో సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక సోమవారం ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు , పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పైన పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

అధికారులు, సిబ్బంది సకాలంలో

# పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

- 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల సందర్శన - 3వ విడతలో చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాలలో ఎన్నికలు - ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ - 2 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం - ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.



అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, సౌచాలయాలు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్సిల్ సేవ, జీవిత భీమా, ఆర్.డి., సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్



ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు కోనప్ప నీ మర్యాదపూర్వకంగా కలిసిన చేద్వాయి , పోతపల్లి సర్పంచ్లు

**పెంచికల్ పేట్, డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండలంలోని చేద్వాయి, పోతపల్లి గ్రామ సర్పంచ్లు గా కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీ తరపున బలపరిచిన చౌదరి శ్రీనివాస్ , దుర్గం పోషన్న మరియు ఉప సర్పంచ్ గా ఎన్నికైన బోయిరే నానాజీ, గురుగుల చిన్నయ్య గెలిచిన అనంతరం కోనప్ప నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోనప్ప వారికి అభినందనలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చేద్వాయి, పోతపల్లి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మావల సర్పంచ్ గా చంద్రశేఖర్

- శేఖర్ ని గెలిపించిన ఓటర్లందరికి ధన్యవాదాలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

మావల గ్రామపంచాయితీ సర్పంచ్ గా ధర్మపురి చంద్రశేఖర్, వార్డు మెంబర్లు గా గెలవడంపై సంబరాలు అంబరాన్ని అంటాయి. రెండవ విడత ఎన్నికల్లో నేడు జరిగిన ఎన్నికల్లో 136 ఓట్లతో ధర్మపురి చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు లు గెలుపొందిన సందర్భంగా తెలంగాణ




కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తగా, మావల మండల అధ్యక్షుడిగా ధర్మపురి చంద్రశేఖర్ ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేసాడని గుర్తు చేసారు. ప్రభుత్వం పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

- జిల్లాలో ప్రశాంతంగా 3వ విడత ఎన్నికల నిర్వహణకు

## పూర్తి స్థాయి ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో 3వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి 3వ విడత ఎన్నికల నిర్వహణపై ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, స్టేజ్ 2 ఆర్.ఓ. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలు-2025లో భాగంగా 3వ విడతలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరగనున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామాగ్రి అందించాలని, మొదటగా మారుమూల గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని తరలించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కుర్చీలు, టేబుల్లు, వెలుతురు సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్




సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. 3వ విడతలో 104 గ్రామపంచాయతీలు, 744 వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం కౌంటింగ్ వేగవంతంగా జరిగేలా అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, ఉప సర్పంచ్ ఎన్నిక చేపట్టాలని తెలిపారు. ఎన్నిక ప్రత్యేక సంబంధించిన నివేదికలను నిర్ణీత నమూనాల టిపోల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొదటి, రెండవ విడుదల ఎన్నికలను నిర్వహించిన విధంగా ప్రశాంత వాతావరణంలో 3వ విడత ఎన్నికలు జరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే

## చర్యలు తప్పవు - సీఐ.గురుస్వామి

**బోథ్, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని బోథ్ సీఐ గురుస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పద్ధతిని పాటించాలనీ, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్గికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్దక్యూలైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. వాట్సాప్ నందు సోషల్ మీడియాలో ఇత వులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టు లు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు అల్లర్లకు పాల్పడకూడదని ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతి తో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసు కుని నిర్వహించుకోవాలని సూచించారు. విజయోత్సవ ర్యాలీలో టపాకాయలు పేల్చరాదని అన్నారు.

సూర్య www.suryaa.com



# పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారు

## -రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల టౌన్,డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గంలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం మంచిర్యాల పట్టణం ప్రైవేటు హాల్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్



గౌడ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అదే గ్రామాల్లో బీజేపీ పార్టీ సర్పంచ్ లను, వార్డు సభ్యులను గెలిపించారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, బందెల రవి గౌడ్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గద్దం స్వామి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన సర్పంచులను సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

నూతనంగా ఎన్నికైన ఆయా మండలాల సర్పంచులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్



శాలువా ఘనంగా సన్మానించారు. ఇచ్చోడ మండలంలోని ముకురా (బి) నూతన సర్పంచ్ కతును బి - నజీర్ ఖాన్ ఉప సర్పంచ్ భగవాన్ అలాగే తాంసి మండలంలోని లింగూడ నూతన గ్రామ సర్పంచ్ శంభు తుడుసం, అలాగే ఉపసర్పంచ్ భుజంగరావు లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆడే గజేందర్ నూతన సర్పంచులకు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో భగవాన్ దాస్, శివాజీ,మహేందర్,భుజంగరావు, మేస్త్రం కిరణ్, అయి పటేల్, హుస్సేన్ ఖాన్,సయ్యద్ అమీర్, సుభాష్,జంగు,ఎండి అఖిల్, తులసి రామ్,లక్ష్మణ్,జంగు పటేల్ తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ ,డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ లోని దస్నాపూర్ మైదానం నుండి ఇండస్ట్రీయల్ ఏరియా వైపుకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయింట్స్ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికే 11 కోట్ల



రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అమృత పథకం కింద 300 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందని, మరో 600 ఓట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన వివిధ గ్రామాలు, వార్డుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధి కోసం ఎయిర్పోర్ట్ ను తీసుకురావడం జరుగుతోందని, అదేవిధంగా ఆదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ పనులు సైతం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పలువురు బిజెపి నాయకులు. భరత్ సంతోష్ నగేష్ జోగులవి సంతోష్ దాము భీం సన్ రెడ్డి సాయి శివ సచిన్ కార్తీక్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల్ టౌన్, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జన్మదినం సందర్భంగా ఈరోజు బీజేపీ శ్రేణులు మంచిర్యాల పట్టణంలోని హెూటల్ సుచిత్ర ఇన్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్త దాన శిబిరం ఏర్పాటు



చేయడం జరిగింది. ఈ శిబిరంలో 46 మంది బీజేపీ కార్యకర్తలు రక్త దానం



చేయడం జరిగింది. అనంతరం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు రఘునాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రఘునాథ్ వారి సతీమణి స్రవంతి తో



కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కొయ్యల ఎమాజీ, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, రమేష్ జైన్, బియ్యాల సతీష్ రావు, అశ్విన్, రమణ రావు, గుండా ప్రభాకర్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, సత్రం రమేష్, బందెల రవి గౌడ్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గద్దం స్వామి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు నో చెప్పినప్పుడే యువతకు రక్షణ

**వాంకిడి, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

నష ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును వాంకిడిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా డీ-అడిక్షన్ సెంటర్ ఇన్చార్జ్ ఎలాగతి సుచిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తని, అయితే మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావంతో యువత డ్రగ్స్ వైపు మొగ్గు చూపడం విచారకరమన్నారు. యువత యోగా, ధ్యానం, క్రీడలు వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి భరోసాగా ఆసిఫాబాద్లో డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ ఫయాజుద్దీన్, వికాస్, శివ, మేఘన, పుష్పలత, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## మావల సర్పంచ్ గా చంద్రశేఖర్

# శేఖర్ ని గెలిపించిన ఓటర్లందరికి

## ధన్యవాదాలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

మావల గ్రామపంచాయితీ సర్పంచ్ గా ధర్మపురి చంద్రశేఖర్, వార్డు మెంబర్లు గా గెలవడంపై సంబరాలు అంబరాన్ని అంటాయి. రెండవ విడత ఎన్నికల్లో నేడు జరిగిన ఎన్నికల్లో 136 ఓట్లతో ధర్మపురి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు లు గెలుపొందిన సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తగా, మావల మండల అధ్యక్షుడిగా ధర్మపురి చంద్రశేఖర్ ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేసాడని గుర్తు చేసారు. ప్రభుత్వం పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.




# వెల్ బేబీ షో

## సింగరేణి దినోత్సవ వేడుకలు

### - ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

**శ్రీరాంపూర్, డిసెంబర్ 15, సూర్యా మేనేజర్ న్యూస్:**

23 డిసెంబర్ - 2025 సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా 18 డిసెంబర్ 2025 గురువారం రోజున నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షో ను



ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగుల వారి యొక్క పిల్లలు ఈ పోటీలలో పాల్గొనవలసిందిగా కోరడమైనది. ఈ పోటీలలో 1 సంవత్సరం నుండి 5 సంవత్సరాల గల సింగరేణి ఉద్యోగుల పిల్లలు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని పిల్లలతోపాటు ఉద్యోగుల ఐడి కార్డు, పిల్లల జనన ధ్రువీకరణ పత్రలు, రోగనిరోధక కార్డులను వెంట తీసుకొని రావలసిందిగా సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కోరారు.

# ఎన్నికల సామాగ్రి కేటాయించిన ప్రకారం సమర్థవంతంగా పంపిణీ చేయాలి



## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు ఎన్నికల సామాగ్రి కేటాయించిన ప్రకారంగా సమర్థవంతంగా పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన అధికారులు, సిబ్బంది నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్ నగర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



---

కన్నుల పండుగగా అభయాంజనేయ స్వామి

# వార్షికోత్సవం

**కడెం, డిసెంబరు 15,సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ 19వ వార్షికోత్సవం సోమవారం గ్రామస్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కూచనపెల్లి చిన్న



సర్వయ్య, అర్చకులు చందు పంతులు మంత్రోచ్చారణ మధ్య ఆలయంలో స్వామివారికి పంచామృత అభిషేకం, కుంకుమ పూజ, ప్రత్యేక హోమాలు, పూజలు తదితర కార్యక్రమాలను వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ,ఆశీర్వచనం, అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమలలో గ్రామ సర్పంచ్ ఒడ్నాల శిరీష సత్యం స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.

## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు

**కడెం, డిసెంబరు 15,సూర్య మేజర్ న్యూస్**
కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బీరుకూరి నరేష్ తన పాస్పోర్ట్ ను బస్ లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 1 వ తారీకు రోజున బీరుకూరి నరేష్ తన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి కడెం నుండి ఖానాపూర్ కు బస్ లో వెళుతున్న సమయంలో మార్గమధ్యలో తన ఎస్1231630 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగింది అని అన్నాడు. పాస్పోర్ట్ కోల్పోయిన అనంతరం ఆనాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదు అని అన్నాడు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదు అని బాధ పడ్డాడు. పాస్పోర్ట్ అధికారులు స్పందించి మరల కొత్త పాస్పోర్ట్ ఇప్పించగలరు అని బీరుకూరి నరేష్ అధికారులను కోరుతున్నాడు.




---

# మీరు గెలిపించారు...మేము సేవ చేస్తాం

**పెంచికల్‌పేట్,డిసెంబర్15,సూర్య మేజర్ న్యూస్**
పెంచికల్‌పేట్ మండలంలో సర్పంచ్లుగా ఎన్నికైన 12గ్రామపంచాయతీల సర్పంచ్ లు ముందుగా గ్రామవాసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు




తెలిపారు. గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయం మాకు విజయం సాధించి పెట్టారు. గ్రామ ప్రజలు అందరూ ఐక్యంగా ఓటు వేసి ఈ విజయాన్ని అందించారని, తనపై ఉంచిన బాధ్యతను తీర్చడానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు, నా ఆత్మీయ అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు, పెద్దలకు అందరికీ నా




హృదయపూర్వక ధన్యవాదాలని. మీరు మాకు ఇచ్చిన ఈ విజయం మాపై మీ నమ్మకానికి నిదర్శనమని మాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని నేను మీకు ఒక్కటే చెబుతున్నామని, గ్రామానికి మేము పాలకుడిని కాదు, మీ సేవకుడిని. ఎన్నికలు అయిపోయాయి.. ఇక మనమంతా ఒక్కటే! ఓటు వేసినవారికి, వేయని వారికి అందరికీ అందుబాటులో ఉంటామని అని వారు స్పష్టం చేశారు.ప్రచారంలో చెప్పిన వాగ్దానాలను రూపొందిస్తానని తెలిపారు. ప్రతి పనిని చేసి చూపిస్తాను. నేటి నుండే మన గ్రామాభివృద్ధి యజ్ఞం మొదలవుతుంది. మీ నమ్మకాన్ని వమ్ము చేయమని సర్పంచ్ లు గ్రామవాసులకు హామీ ఇచ్చారు.

---

## విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం

**మందమర్రి, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**
మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో 17 వ తారీఖు (బుధవారం) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఈ నెల 17 వ తారీఖున బుధవారం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ లో ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కీళ్లు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్ధకం, ఆస్తమా, స్త్రీ సంబంధిత, దీర్ఘకాలిక వ్యాధులకు (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆయుర్వేద వైద్యులు విశ్వనాథ మహర్షి సౌజన్యంతో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య శిబిరానికి ఇంతకు మునుపు హాజరైన వారు, కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కొండుకూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### - గ్రామ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి



**కడెం, డిసెంబరు 15,సూర్య మేజర్ న్యూస్ :**
కొండుకూర్ గ్రామంని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఇటీవల ఉప సర్పంచ్గా ఎన్నికయిన పొద్దుటూరి సంపత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు గతంలో నేను 5 వ వార్డు సభ్యునిగా కొనసాగి , మా కాలనీలో పలు అభివృద్ధి పనులు చేశాను అని, ఇప్పుడు ఈ ఎన్నికల్లో 2వ వార్డు సభ్యునిగా భారీ మెజారిటీతో గెలుపొంది వార్డు సభ్యుల,గ్రామస్తుల సహకారంతో ఉప సర్పంచ్గా ఎన్నికవడం జరిగింది అని అన్నారు . గ్రామస్తులకి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో, గ్రామ నాయకుల తోడుతో పనులు చేయిస్తానని, ఈ పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని అన్నారు.నన్ను గెలిపించిన 2 వార్డు సభ్యులకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

---

# సాహు మహారాజ్ 276వ వర్ధంతి

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘన నివాళ్లు

**వాంకిడి డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**
రిజర్వేషన్ వ్యవస్థకు పునాది వేసిన కొల్హాపూర్ సంస్థాన తొలి మహారాజు సాహు మహారాజ్ 276వ వర్ధంతిని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పంచశీలను ఆలపిస్తూ నివాళ్లు అర్పించారు.కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, మండల భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రేలు ప్రసంగించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి దూరదృష్టితో రిజర్వేషన్ విధానాన్ని తన రాజ్యంలో అమలు చేసిన మహనీయుడు సాహు మహారాజ్ అని వారు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యాభ్యాసానికి సాహు మహారాజ్ ఆర్థిక సహాయం అందించారని, అదే ఆలోచన రాజ్యాంగ రూపకల్పనలో రిజర్వేషన్ విధానం పొందుపర్చడానికి దోహదపడిందని వివరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దుర్గే, నాయకులు ప్రతాప్, రమేష్, వివేక్, సురేష్, నూతన్, ప్రకాష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలి

## - రక్షణ కమిటీ కన్వీనర్ ఆర్ విజయ ప్రసాద్








**మందమర్రి, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్, జిఎం (ఎం ఎస్) కార్పొరేట్ ఆర్ విజయ ప్రసాద్ అన్నారు. సోమవారం 56 వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ బృందం సభ్యులైన సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఆర్ విజయ ప్రసాద్, జిఎం (ఎం ఎస్) కార్పొరేట్, మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ కేకే 5 గనిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన సేఫ్టీ ఆపరేషన్ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, తద్వార సంస్థకి, దేశ భవిష్యత్తుకి మంచి పేరు వస్తుందని వారు అన్నారు. సంస్థ మనుగడ ఉండాలి అంటే వందశాతం పనిగంటలను ప్రతి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ మాట్లాడుతు రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ బాగుంటుంది అని, మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థ యొక్క లక్ష్యం రక్షణతో కూడిన ఉత్పత్తి అన్నారు. కెకె%-%5 గని 100శాతం ఉత్పత్తిని సాధించి ఏరియాలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు, ఈ ఉత్పత్తి సాధించదానికి కృషి చేసిన వారందరిని ఈ సందర్భంగా అభినందించారు. ఇదే ఒరవడి తో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరిన వారందరూ సీనియర్ ఉద్యోగుల సూచనలు సలహాలు అడిగి తెలుసుకొని, రక్షణ సూత్రాలను విధి నిర్వహణలో తప్పక పాటించాలని అన్నారు. గనిలో అనుకోకుండా ప్రమాదాలకు ఉద్యోగి గురి అయినప్పుడు ఉద్యోగికి అందించే (ఫస్ట్ ఎయిడ్) ప్రథమ చికిత్స గురించి ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో ఫస్ట్ ఎయిడ్ మెంబెర్స్ ఉద్యోగులకు వివరించారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, రక్షణ కమిటీ సభ్యులు బి రవీందర్, డీజీఎం, ఓ/ఓ డిఐఆర్ (ఓపి), ఎస్ శివశంకర్, డివై, ఎస్ ఈ,(ఈ& ఎం), పర్చేస్ డిపార్ట్మెంట్ కార్పొరేట్, శైలేంద్ర కుమార్, ఎస్ ఎస్ ఓ, ఓ/ఓ, జి.ఎం భూపాలపల్లి ఏరియా, ఎల్ రమేష్, జూనియర్ ఎస్ఓ, ఏ ఎల్ పి మైన్, ఏపీఏ ఏరియా, వి మహేంద్ర నాథ్, అడిషనల్ మేనేజర్ ఆర్ అండ్ డి కార్పొరేట్, టీ పోషమల్లు, అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ భూపాలపల్లి ఏరియా, డాక్టర్ ఎ ఎం ఎస్ రాధాకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ ఏరియా హాస్పిటల్ భూపాలపల్లి ఏరియా, పుట్ట రాజ లింగయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ మైనింగ్, దేవులపల్లి శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్, సజ్జనపు కిరణ్, వర్క్ మై ఇన్స్పెక్టర్ మెకానికల్, శంభునాథ్ పాండే కేకే-5 గని మేనేజర్, సిహెచ్ రమేష్, సేఫ్టీ ఆఫీసర్, రవళి, సంక్షేమ అధికారిని ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు వేయండి - ఎస్పీ అఖిల్ మహాజన్

**గుడిహత్నూర్ డిసెంబర్ 15 మేజర్ సూర్య న్యూస్:**

పంచాయతీ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినవియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మూడో విడత ఎన్నికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో స్పెషల్ పార్టీ బలగాలతో పురవీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరు కూడా సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు చేయవద్దన్నారు.



పోలింగ్ కేంద్రం సమీపంలో 100 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగుడి ఉండరాదు అన్నారు.పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు క్యూ లైన్ పాటించాలన్నారు. ఓటర్లు మద్యం బహుమతులు డబ్బులు ప్రలోభాలకు గురికాకుండా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఓటర్లకు ఎవరైనా ప్రలోభాలకు గురి చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీ నిర్వహణ టపకాయలు పేల్చొద్దని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పి కాజల్ సింగ్, సీఐ రమేష్, ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వందసాతం పోలింగ్ నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**



మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల్లోని గ్రామాల్లో వందశాతం పోలింగ్ సాధించేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఓటర్ స్లిప్‌లతో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. వార్డు వారీగా ఎలక్టోరల్ జాబితాను బిఎల్‌ఓల వద్ద ఉంచాలని, సహాయక కేంద్రాల ద్వారా ఓటర్లకు పోలింగ్ కేంద్రం, వార్డు, సీరియల్ నంబర్ వివరాలు అందించాలని తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు, అవసరమైన ఆటో సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామపంచాయితీలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సామాగ్రిని రిటర్నింగ్, ప్రెసిడింగ్ అధికారులు పూర్తిగా పరిశీలించుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని, పోలింగ్ నమోదు వివరాలను నిర్ణీత సమయంలో టి-పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, ఆర్డీఓ స్రవంతి, డిఎల్పీవో ఫణిందర్, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జోనల్, సెక్టర్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రేరణనిచ్చేలా రూపొందించిన క్యాలెండర్

## - సి & ఎండి ఎన్ బలరాం చేతుల మీదుగా ఆవిష్కరణ

**మందమర్రి, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజలకు ఆధ్యాత్మిక ప్రేరణనిచ్చేలా దక్షిణ ఇండియా సంఘం (సిఎస్ఐ) ఆధ్వర్యంలో ప్రచురించిన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను



సోమవారం సింగరేణి భవన్‌లో సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్ఐ సంఘం సామాజిక సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజానికి విలువైన సేవలందిస్తోందని ప్రశంసించారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతిబింబించేలా నూతన సంవత్సరం క్యాలెండర్ రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ప్రాంతానికి చెందిన సిఎస్ఐ కమిటీ సభ్యులు పేరం రాజశేఖర్, సంజయ్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

## - అవోపా అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్

**లక్షెట్టిపేట్,సూర్య మేజర్ న్యూస్ :**

పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అవోపా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం ఎలా కట్టలేనిదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయన సేవలను గుర్తించి ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టిందని తెలంగాణ రాష్ట్రం సైతం ఏదో ఒక సంక్షేమ పథకానికి లేదా ఒక జిల్లాకు ఆయన పేరును పెట్టి ఆయన పట్ల గౌరవాన్ని చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా జిల్లా అధ్యక్షుడు ఓజ్జల రాజమౌళి, నాయకులు గుండా ప్రభాకర్, పాలకుర్తి సుదర్శన్, రేణిగుంట ప్రసాద్, రావుల రాజమౌళి, ఉజ్జల శ్రీనివాస్, బోద్దుకూరి సత్తయ్య, దొంతుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

మంగళవారం 16 డిసెంబర్ 2025

## నూతన సర్పంచ్ లకు సన్మానం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్:**

విశ్వాసాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని. నూతన సర్పంచులకు దిశా నిర్దేశం చేస్తూ పెంచికల్ పేట్ మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఎల్లూరు లో బీజేపీ సర్పంచ్ చప్పిడి రవి కీ పెంచికల్ పేట్ మండల బీజేపీ నాయకులు సన్మానం





చేయగా అదేవిదంగా చెడ్వాయి గ్రామపంచాయతీ బిఆర్చ శ్రీనివాస్ కు చెడ్వాయి బిఅర్ఎస్ బిఅర్ఎస్ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, గ్రామస్థులు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు వెళ్తామని పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత మరియు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### మందమర్రి సింగరేణి బిడ్డ మోతే కనకయ్య

## నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం

**బెల్లంపల్లి, డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్:**

మందమర్రి సింగరేణి బిడ్డ మోతే కనకయ్యకు ఖాలా వనపర్తిలో అతని నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు. అందరినీ పలకరించే కలుపుగోలుతనం. అందరికంటే వినూత్నంగా,



చమత్కారంగా మాట్లాడే గుణం. అన్నింటినీ మించి సేవలో, ఆపదలో స్పందించే గుణం ఉన్న మా చిన్న నాటి మిత్రుడి నిస్వార్థ సేవకు దక్కిన గౌరవం ఈనాటి సర్పంచ్ పదవీ. ఈ విజయం ఆ గ్రామ ప్రజలందరిదీ,ఈ గెలుపుతో ఆయనొక్కడికే పదవి దక్కినట్లు కాదు, ఆ గ్రామ ప్రజలందరికీ దక్కినట్లే, ఇలాంటి నాయకుడిని ఎన్నుకున్న ఆ గ్రామ ప్రజల చైతన్యానికి జోహార్లు. మనకు ఎలాంటి నాయకుడు కావాలో మనకు తెలియకపోతే అది ఖచ్చితంగా మన లోపమే, ఈ తప్పిదం ఆ గ్రామ ప్రజలు చేయలేదు అనేది మా అభిప్రాయం. ఫలితం ఆశించకుండా పనిచేసుకుంటే వెళ్తే మనకు దక్కాల్సింది ఎన్నటికైనా దక్కుతుంది అనేది మా (శ్రీను) మోతె కనకయ్య నమ్మిన సిద్ధాంతం. మిత్రమా ఇలాగే నీ ప్రజాప్రస్థానాన్ని కొనసాగిస్తూ రాబోయేతరాల నేతలకు ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మందమర్రి మిత్రబృందం వారిని కొనియాడారు.

## మస్కాపూర్ ఉప సర్పంచ్ గా వెంకటేష్

**ఖానాపూర్ టౌన్ డిసెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామ పంచాయతీ ఉప




సర్పంచ్ గా దొనికేని వెంకటేష్ ఎన్నికైనట్లు మండల పంచాయతీ అధికారి రత్నాకర్ రావు తెలిపినారు. పదిమంది వార్డు సభ్యులు మద్దతు తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఆయన తెలిపినారు.

## కాంగ్రెస్ లో చేరుతున్న వివిధ గ్రామాల ప్రజలు

**ఆదిలాబాద్ డిసెంబర్ 15,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ లో అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో చేరికలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలనుండి కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో




ఆదిలాబాద్ రూరల్ మండలం పిప్పల్ ధరి, మామిడిగూడ, దాహిగూడ గ్రామాల నుండి మిన్కు నారాయణ్ రెడ్డి , జంగు బాయి , తెలంగే బాపు రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ బీజేపీలనుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గిమ్మ సంతోష్ రావు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.రానున్న యంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలవరకు పార్టీని మరింత బలోపేతం చేసుకుని ఎన్నికల్లో సత్తా చాటుదామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పల్ దరి గ్రామపంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుమ్ర లక్ష్మీ బాయి,జంగుపటేల్ , ఖయ్యూం పలువురు ఆదిలాబాద్ రూరల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్రమానికి ఆర్థిక సాయం,
## నిత్యవసరాల అందజేత

**నస్పూర్,డిసెంబర్15,సూర్య మేజర్ న్యూస్ :**

నస్పూర్ పట్టణంలోని శ్రీసాయి వృద్ధాశ్రమానికి నిర్మల్ పట్టణంలోని విన్నర్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సేకరించిన విరాళలతో ఆశ్రమానికి ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసరాలను సోమవారం పాఠశాల సిఈఓ.,కరస్పాడెంట్ దాసరి రాజు అశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విన్నర్స్ పాఠశాల విద్యార్థులు సామాజిక బాధ్యతలో భాగంగా వారు సేకరించిన డబ్బులతో ఒక నెలకు సరిపడా నిత్యవసరాలను,అలాగే వారి వ్యక్తిగతంగా ఉపయోగపడే వస్తువులను అందజేయడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు సమాజ సేవ



చేయడంతో భాగంగా ప్రతి సంవత్సరం ఎదో ఒక సేవ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా ఈ సారి నస్పూర్లోని శ్రీ సాయి వృద్ధాశ్రమాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు.ఆశ్రమ నిర్వాహకులు మిట్టపల్లి మధు మాట్లాడుతూ సేవాభావంతో ఎంతో వ్యయ ప్రయాసలను లెక్క చేయకుండా పిల్లల ద్వారా సేకరించిన ఆర్థిక సహాయంతో ఆశ్రమంలోని వృద్ధులకు నెలకు సరిపడా నిత్యవసరాలను కొనుగోలు చేసి స్వయంగా వారి ఉపాధ్యాయ బృందంతో వచ్చి అందజేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.పెద్ద మనసుతో ఈ ఆశ్రమాన్ని సందర్శించడమే కాకుండా వృద్దులకు ప్రత్యేకంగా కావాల్సిన వస్తువులను వ్యక్తి గతంగా అందజేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో విన్నర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్,రమేష్,అన్సర్ పాషా,ఆమృత్,రంజిత్,రాజు,ఆశిఫ్,ఆశ్రమ నిర్వాహకులు కెఎల్.మూర్తి,భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న
## జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**సారంగాపూర్,డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

ప్రసిద్ధ దేవాలయం అడెల్లి మహాపోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. కూతురు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ,ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్,ఆలయ ఈవో భూమయ్య,అమ్మవారి తీర్థ ప్రసాదలను అందజేసి శాలువతో సత్కరించారు. ఆమె వెంట ఎమ్మార్వో సంధ్య రాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు,ఆలయ సీనియర్ అసిస్టెంట్ రాజేష్,తదితరులు ఉన్నారు.



### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
## చివరి రోజు ఎన్నికల ప్రచారం

**తిర్యాణి డిసెంబర్ 15, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థులు వినూత్నరీతిలో తిర్యాణి అభ్యర్థి ఫుట్బాల్, చింతపల్లి అభ్యర్థి బ్యాట్ గుర్తులు పట్టుకుని ప్రజలను ఆకార్షిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ ర్యాలీ తలండి గ్రామపంచాయతీ నుండి చింతపల్లి గ్రామపంచాయతీ ప్రధాన వీదు లాగుండా కొనసాగింది ముఖ్యంగ యువత భారీ సంఖ్యలో ఉత్సాహంతో ఉరకలేస్తు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో అసఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్, మాజీ శాసనశభ్యులు ఆత్రం సక్కు జిల్లా సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనారోగ్య సమస్యలతో యువకుడు మృతి

**కడెం, డిసెంబరు 15,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లింగాపూర్లో ఆదివారం అనారోగ్య కారణాలతో గ్రామనికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు లక్కవత్తుల రాజనర్సిం హమ్ (42) ఉరేసుకున్నాడు. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం రాజు కు కొంతకాలం క్రితం కాళ్లు విరగడంతో శస్త్ర చికిత్స జరిగింది. కాలులో వేసిన రాడ్ కారణంగా ఇన్ఫెక్షన్ అయింది. ఆనంతరం కాళ్లు తొలగించాలని



వైద్యులు తెలిపారు. దాంతోపాటు అతనికి అర్శ మొలల, ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కిరణ్ తెలిపారు. మృతునికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు.

## కొండుకూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా
### - గ్రామ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి

**కడెం, డిసెంబరు 15, సూర్య మేజర్ న్యూస్**

కొండుకూర్ గ్రామం ని పూర్తి స్థాయి లో అభివృద్ధి చేస్తానని ఇటీవల ఉప సర్పంచ్ గా ఎన్నికయిన పొద్దుటూరి సంపత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు, గతంలో నేను 5 వ వార్డు సభ్యుని గా కొనసాగి, మా కాలనీ లో పలు అభివృద్ధి పనులు చేశాను అని, ఇప్పుడు ఈ ఎన్నికల్లో 2 వ వార్డు సభ్యుని గా భారీ మెజారిటీ తో గెలుపొంది వార్డు సభ్యుల మరియు గ్రామస్తుల సహకారం తో ఉప సర్పంచ్ గా ఎన్నికవడం జరిగింది అని అన్నారు. గ్రామస్తులకి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ ద్రుష్టి కి తెస్తే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో గ్రామ నాయకుల తోడుతో పనులు చేయిస్తానని, ఈ పదవికి పూర్తి స్థాయి లో న్యాయం చేస్తానని అన్నారు. నన్ను గెలిపించిన 2 వార్డు సభ్యులకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

